# ఆదరించండి..భవిష్యత్‌కు భరోసా కల్పిస్తా..

- ప్రగతిలో వనపర్తిని ముందు వరుసలో నిలబెడతా..
- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- మంత్రి సమక్షంలో 300 మంది బీఆర్‌ఎస్‌లో చేరిక
- వనపర్తిలో క్రిస్టియన్లతో మంత్రి ఆత్మీయ సమ్మేళనం



మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

వనపర్తి, నవంబర్ 8 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆదరిస్తే భవిష్యత్‌లో నియోజకవర్గ అభివృద్ధికి మరింత భరోసా కల్పిస్తానని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని మంత్రి నివాసంలో పెబ్బేరు మండలం సూగూర్ సర్పంచ్ జూదం వెంకటేశ్ ఆధ్వర్యంలో 80మంది, అలాగే మండల యూత్ అధ్యక్షుడు సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శాగాపూర్ గ్రామానికి చెందిన 200 మంది కాంగ్రెస్ నాయకులు, పెంచికల పాడు సర్పంచ్ గోవింద్‌నాయుడు ఆధ్వర్యంలో 20మంది, జిల్లా కేంద్రంలోని 18వ వార్డుకు చెందిన సత్యమ్మాశరవంద ఆధ్వర్యంలో 12మంది, గోపాల్‌పేట మండలానికి చెందిన నాగరాజు, కరోళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో 33మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బుధవారం మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ముందుగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్ల కిందట వెనుకబడిన వనపర్తిని అన్నిరంగాల్లో పురోగతి తీసుకొచ్చామన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి ముందుకు కొనసాగే అవకాశం ఏర్పడుతుందన్నారు.అభివృద్ధిలో రాష్ట్రంలో వనపర్తి జిల్లాను ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తానన్నారు. అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ 15 రోజులు బీఆర్‌ఎస్ గెలుపు కోసం మీరందరూ సైనికుల్లా కృషిచేయాలని కోరారు.

### పదేండ్లలో మతకలహాలు తలెత్తలేదు

ఉమ్మడి పాలనలో మతకలహాలతో రాష్ట్రం ఉడికిపోతుండేదని.. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ పాలనలో అటువంటి ఘటన ఒక్కటి కూడా జరగలేదనని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాకేంద్రంలో నిర్వహించిన బుధవారం క్రిస్టియన్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చీల రెవరన్ పాస్టర్ ఐజక్, కేటీ బెంజమెన్, ప్రభాకర్, ఆర్ శాస్త్రి, చంద్రశేఖర్, జేవీఆర్ నాగభూషణం, పౌలు ప్రార్థనలు చేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న సీఎం కేసీఆర్ ఒక్కరేనన్నారు. రాష్ట్రంలోని ప్రజలు కులమతాలకు అతీతంగా జీవిస్తున్నారని తెలిపారు. సీఎం అన్ని కులమతాలకు సమానంగా సంక్షేమాలను అందజేస్తున్నారన్నారు. అభివృద్ధికి మాట ఇస్తే కట్టుబడి ఉంటామని, దాని కోసం ప్రాణం పోయిన మాట తప్పనన్నారు. ఏదైనా ప్రజాసంక్షేమం కోసం ఒకమెట్టు అయిన దిగి దానిని సాధిస్తామన్నారు. భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు మీరంతా అండగా నిలవాలని కోరారు. అన్ని మతాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నమన్నారు. క్రైస్తవుల కోరిక మేర కు గతంలోనే సమాధుల కోసం స్థలం కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యులు ఆవుల రమేశ్, పార్టీ ప్రధాన కార్యదర్శులు గంధం ప రం జ్యోతి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వనపర్తి డీసీసీ కార్యదర్శి మొగిలి సత్యారెడ్డి

### మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

పెద్దమందడి, నవంబర్ 8 : మండలంలోని పామిరెడ్డిపల్లి, చీకర్‌చెట్టుతండాకు చెందిన ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు వందమంది కాంగ్రెస్ నాయకులు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాజా ప్రకాశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు మన్యపురెడ్డి, గోపాల్ ఆధ్వర్యంలో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బుధవారం రాత్రి బీఆర్‌ఎస్‌లో చేరారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి

మండలంలోని మోజర్ల గ్రామానికి చెందిన జోగుళాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, వనపర్తి డీసీసీ కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ నేత మొగిలి సత్యా రెడ్డిని బుధవారం రాత్రి కాంగ్రెస్‌కి రాజీనామా చేసి 15 మంది ముఖ్య అనుచరులతో మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.



కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

# మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలి

- కొల్లాపూర్‌ను మరింత అభివృద్ధి చేస్తా..
- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి
- బీరం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 8 : కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని, మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని యాపట్ల, మారేడుమాన్‌దిన్నె, పెద్దకొత్తపల్లి గ్రామాలకు చెందిన 300 మంది వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే బీరం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధిని చూసి ఎన్నికల్లో మరోసారి తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కొల్లాపూర్‌లో గతంలో చేపట్టిన విధంగా అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి పనులు చేయించినట్లు కార్యకర్తలకు గుర్తు చేశారు. పార్టీలో చేరే కార్యకర్తలకు అండదండగా ఉంటూ వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ రాజాగౌడ్, రైతు సమితి మండల అధ్యక్షుడు నాగరాజు, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, బీఆర్‌ఎస్ మండల నాయకులు ప్రసాదరావు, అజయ్, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి..

పాన్‌గల్, నవంబర్ 8 : మండలంలోని జమ్మాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బుచ్చిరెడ్డి, కురుమూర్తితోపాటు 5మంది బుధవారం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు జ్యోతీనందన్‌రెడ్డి, నాగరాజు, నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

### కాంగ్రెసోళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు

కొల్లాపూర్, నవంబర్ 8 : కాంగ్రెసోళ్ల మాయమాటలకు మోసపోతే గోసపడతామని, వారితో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే బీరం అన్నారు. బుధవారం కొల్లాపూర్ పట్టణంలో ఎలక్ట్రీషియన్ యూనియన్ నాయకులు ఇటిక్యాల మహేశ్, శ్రీను, ప్రశాంత్, బాలరాజుగౌడ్, సాయికుమార్‌తోపాటు 30 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గౌరారం వెంకట్‌రెడ్డి, పోతుల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌శెట్టి, నిరంజన్ పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలను బొందపెట్టాలి

- కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కు లేదు..
- వాళ్లకు అధికారమిస్తే పథకాలన్నీ బంద్
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని ఆప్యాయంగా పలుకరిస్తున్న మహిళలు

మూసాపేట (అడ్డాకుల), నవంబర్ 8 : కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని, కారు గుర్తుకు ఓటు వేసి అన్నివర్గాల వారికి మంచి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామని దేవరదక్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. బుధవారం అడ్డాకుల మండలంలోని కాటవరం, రాంచంద్రాపురం, వర్నె, ముత్యాలంపల్లి గ్రామాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఎమ్మెల్యేకు గ్రామాల్లో ప్రజలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని ఓటు అడుగుతారని, వారు ఏ ఒక్కరికీ కూడా ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే మళ్లీ కరెంటు కష్టాలు వస్తాయని, రైతు బంధు బంద్ అవుతుందన్నారు. పింఛన్ తగ్గిస్తారని, కల్యాణలక్ష్మిని ఖతం చేస్తారన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించి అండగా నిలుస్తున్నారని చెప్పారు. కారుగుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ నాగార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ రాధిక, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జయన్నగౌడ్, ఎంపీటీసీల సంఘం మండలాధ్యక్షుడు రంగన్నగౌడ్, మాజీ ఎంపీపీ ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

మక్తల్‌టౌన్, నవంబర్ 8 : రాష్ట్ర ఏర్పాటు తర్వాత తక్కువ కాలంలో ఊహించని అభివృద్ధి చేపట్టామని, ఆలోచించి ప్రజలు ఓటు వేయలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బీజేపీ మాగనూరు మండలాధ్యక్షుడు జయానంద్‌రెడ్డి, నాయకులు బుధవారం ఎమ్మెల్యే చిట్టెం స్వగృహంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే నేరడిగం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టెం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో 18ఏండ్లుగా ప్రజలకు సేవ చేస్తున్నామని, నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయం పనిచేస్తున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఇతర పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మక్తల్ గడ్డపై గులాబీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, రైతు సమన్వయ సమితి సభ్యురాలు చిట్టెం సుచరిత, బీఆర్‌ఎస్ నాయకులు ఆశిరెడ్డి, మాగనూర్, మక్తల్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి, మహిపాల్‌రెడ్డిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

# కడుపులో పెట్టుకొని చూసుకుంటాం..

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్ల టౌన్, నవంబర్ 8 : సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని, అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మొదటగా బాబానగర్‌కాలనీ నుంచి ప్రచారాన్ని ప్రారంభించగా, ప్రజలు మంగళహారతులతో పూలుచల్లుతూ స్వాగతించారు. అందరినీ ఎమ్మెల్యే ఆప్యాయంగా పలుకరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాకే తాగునీళ్లు, కరెంటు కష్టాలు తొలగినయని మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. జడ్చర్ల పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు జరిగాయని, రూపురేఖలు మారిపోయాయని ప్రజలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో జడ్చర్ల నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధిలో ముందంజలోకి తీసుకెళ్లానని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

### ఎంఐఎం నాయకుల ప్రచారం..

సీఎం కేసీఆర్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతున్నదని ఎంఐఎం నాయకులు అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎంఐఎం నాయకులు జాకీర్‌అలీ, యాసర్, జావెద్, అజహార్, షకీల్, అన్వర్, ఇమ్రాన్, ఎండీ కవితోపాటు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు మాలిక్‌షాకీర్, కృష్ణారెడ్డి, రవీందర్, జాబేర్‌లతీఫ్, గడ్డం సాగర్, ప్రీతమ్, కాలేబ్, యాదిరెడ్డి, పెంటయ్య, ఇర్ఫాన్, కరాటే శ్రీను తదితరులు పాల్గొన్నారు.